
అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు శివశంకర్, జంగా శ్రీనివాస్, నర్సింగ్, రవీందర్, బాబు

సామాజిక సేవలో బీఆర్ఎస్ నేతలు ముందుండాలి

కవాడిగూడ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సామాజికసేవలో బీఆర్ఎస్ నేతలు ముందుండాలని పార్టీ కవాడిగూడ నేతలు బన్నీవాసులు, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివశంకర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కవాడిగూడ బండమైసమ్మనగర్ కమ్యూనిటీహాల్‌లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివిదంగా నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించి నిరుపేద ప్రజలను ఆదుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో శివశంకర్, బీఆర్ఎస్ నేతలు జంగా శ్రీనివాస్, ముప్పిడి నర్సింగ్, టి రవీందర్, బాబు, శివ, గోరే, లోకేష్‌తో పాటు నాయకులు కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా భావాన్ని అలవర్చుకోవాలి : రజనీకాంత్‌గౌడ్

ముషీరాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పేదలకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సేవాభావాన్ని అలవర్చుకోవాలని బీఆర్ఎస్ నగర నాయకుడు పరకాల రజనీకాంత్‌గౌడ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు పార్టీ నాయకుడు ముప్పిడి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో భోలక్‌పూర్ డివిజన్‌లోని పద్మశాలీకాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన రజనీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు మానసిక సంతృప్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ నాయకులు సుక్కా నాగేష్, గోవింద్, మహేష్, గోరీ బాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దత్తసాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభం

చిక్కడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో సిద్ధి బుద్ధి సహిత గణపతి, దత్తసాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవోపేతంగా శనివారం ప్రారంభమైంది. ఈసందర్భంగా గణపతి పూజ, పంచగవ్య ప్రాశన, అంకురార్పణ యోగిని, క్షేత్రపాలక వాస్తు, నవగ్రహ తదితర కార్యక్రమాలను ఆలయ వేదపండితులు జరిపించారు. ఆదివారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలుంటాయని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ పావనివినయ్ అతిథులుగా పాల్గొంటారని ఆలయ చైర్మన్ జానకీసుధాకర్, ఈవో మాచర్ల దేవానంద, ముఖ్య అర్చకులు బుగ్గ లక్ష్మీపతిశర్మ తెలిపారు.

25న సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి : సుప్రసిద్ధ సినీ నేపథ్యగాయని పి. సుశీలకు 90వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈనెల 25న త్యాగరాయగానసభలో తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్ గ్లోబల్ సర్వీసెస్ వ్యవస్థాపకులు, గాయకులు టి. రామోజీ తెలిపారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొనే కార్యక్రమంలో జంటనగరాల ప్రముఖ గాయనీగాయకులు పాటలను ఆలపిస్తారని తెలిపారు.

24 నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

నల్లకుంట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నల్లకుంట డివిజన్ టీఆర్టీ కాలనీలోని దుర్గామాత ఆలయంలో అమ్మవారి విగ్రహ, యంత్ర ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 24,25,26 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నల్లా సురేష్‌కుమార్ తెలిపారు. 1985లో నిర్మించిన ఈ దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతుందని తెలిపారు. ఈనెల 24న ఉదయంలో గోపూజ, విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, క్షేత్రపాలక మండప, నవగ్రహ మండపం, అఖండ దీపస్థాపన, 25న ప్రాతఃకాల ఆసవ్యాసములు, అవాహిత హోమాలు, రుద్రసహిత చండీహోమం, సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో రథోత్సవం, 26న అమ్మవారి యంత్రస్థాపన, విగ్రహప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠాపన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 24 నుంచి 26 వరకు మూడు రోజుల వరకు దుర్గామాత నూతన ఆలయ ప్రాణప్రతిష్ఠ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ యాకరమృత తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు.

రవికుమార్ కుటుంబానికి దత్తాత్రేయ పరామర్శ

ముషీరాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రేగుల రవికుమార్ తల్లి ఇటీవల మృతిచెందడంతో శనివారం వారి కుటుంబాన్ని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. రవికుమార్‌కు ధైర్యంచెప్పి ఆన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ వివరాలు, ఆర్థిక పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగా నగర్ బన్నీ పెద్దలు వైబాబూరావు, నాగేష్, గోరీబాయి తదితరులు పాల్గొన్నారు.


రవికుమార్‌ను పరామర్శిస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

26న దేశవ్యాప్త నిరసనలు

చిక్కడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నాలుగు లేబర్ కోడ్‌లను నోటిఫై చేస్తూ అన్ని రాష్ట్రాలు తక్షణం వాటిని అమల్లోకి తీసుకురావాలని కేంద్రం ప్రకటించిందని ఈ లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 26న నిరసనలు జరుపుతామని అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రకటించారు. శనివారం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని సంఘం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కూలీలకు ఆది చీకటిరోజని ఆందోళన వ్యక్తం చేశారు. ఆది, సోమవారాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో నాలుగు లేబర్‌కోడ్‌లను దహనం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటంతోనే కార్మికుల వినాశనంగా ఉన్న లేబర్‌కోడ్‌లను సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

రాంనగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. గోల్నాకలోని చౌరస్తా


నిరసన ప్రదర్శనలో సీఐటీయూ నేతలు

ముషీరాబాద్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వరకు ఈ నిరసన ర్యాలీ జరిగింది. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.సాయిబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల లాభాల కోసం ఈజ్ ఆఫ్ డూయింగ్ పేరుతో కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసే విధంగా నోటిఫికేషన్ ఇవ్వడం అత్యంత దుర్మార్గమన్నారు. వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాములు, పాలడుగు భాస్కర్, నాయకులు ఈశ్వరరావు, ఎస్.రమ, జె.వెంకటేష్, భూపాల్, మాధవి, ఎం.వెంకటేష్, మల్లికార్జున్, చంద్రశేఖర్, కుమారస్వామి పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

రాంనగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కార్మిక హక్కుల చట్టాలను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు జారీ చేసిన నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మిక సంఘాలను, సంక్షేమాన్ని తుంగలో తొక్కి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆత్మనిర్భర్ పేరుతో బీజేపీ ప్రభుత్వం ఈ చర్య తీసుకోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మారన్న, నారాయణ, పి.వి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కవాడిగూడ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాంధీనగర్ డీఐ ఆర్ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐడీహెచ్‌కాలనీలో జాగృత్ హైదరాబాద్, సురక్షిత్ హైదరాబాద్ పేరిట సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. మెసెంజర్లు, సోషల్‌మీడియా, టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా అధిక లాభాల గ్యారెంటీ ప్రాఫిట్స్ అంటూ మోసాలకు పాల్పడుతున్నారని వారి పట్ల ప్రజలుకూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఆన్‌లైన్‌లో డబ్బులు పోయిన వెంటనే 1930కి కాల్‌చేసి సమాచారం అందించాలని కోరారు. పోయిన డబ్బులపై గంటలోపు గోల్డెన్ అవర్లో ఫిర్యాదు చేస్తే తిరిగి ఇప్పించడానికి వీలవుతుందని వివరించారు. తెలియని వ్యక్తి నుంచి వాట్సాప్, టెలిగ్రాంలలో సందేశం వచ్చి పెట్టుబడికి లాభాలు అంటూ వివరిస్తే అనుమానించాలని గుర్తుచేశారు. ఆజీమసీ ఆశతో ఎలాంటి లింక్స్‌ను క్లిక్‌చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మౌనిక, స్థానిక నాయకులు వెంకటేష్‌రాజు, ఎ శ్రీనివాస్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి, అదనపు డీసీపీ జోగుల నర్సయ్య తదితరులు


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీసీపీ శిల్పవల్లి


సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్న డీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మౌనిక తదితరులు

బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కల్యాణమండపంలో..

చిక్కడపల్లి : సైబర్‌నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృత్ హైదరాబాద్, సురక్షిత్ హైదరాబాద్ కార్యక్రమానికి నగర పోలీసులు శ్రీకారం చుట్టారు. బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కల్యాణ మండపంలో శనివారం చిక్కడపల్లి పోలీసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైబర్‌క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఆరోరా డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయి. వాటిని ఎలా సమర్థవంతంగా ఎదుర్కోవాలి అనే అంశాలను డీసీపీ శిల్పవల్లి వివరించారు. వారంలో మంగళ, శనివారాల్లో ప్రతి ఇంటికి పోలీసులు తిరుగుతూ సైబర్ మోసాలను గురించి వివరించి వారిని ఆ సైబర్‌మోసాలకు గురికాకుండా జాగ్రత్తం చేస్తామన్నారు. ప్రజల ఆత్యాశను, భయాన్ని ఆదునుగా చేసుకుని స్కామర్స్ ఎలా మోసాలకు పాల్పడుతున్నారో డీసీపీ శిల్పవల్లి వివిధ ద్వారాలకు వివరించారు. ఈ సందర్భంగా డీసీపీ విద్యార్థులతో కలిసి సైబర్‌నేరాలను ఎదుర్కొంటామని ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే జాగృత్ హైదరాబాద్, సురక్షిత్ హైదరాబాద్ కార్యక్రమం కరపత్రాలను విద్యార్థులతో కలిసి డీసీపీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి పోలీస్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎల్. రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

హిందీ మహావిద్యాలయంలో..

నల్లకుంట: సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని వివిధ కళాశాలల విద్యార్థులతో విద్యానగర్‌లోని హిందీ మహావిద్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వల్ల సైబర్ నేరాల్లో కూడా తమ ప్రాణాలకు కూడా హాని కలిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే 1930 లేదా 100కి ఫోన్‌చేసి సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలను అరికట్టే విధంగా విద్యార్థులచేత ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి, అదనపు డీసీపీ జోగుల నర్సయ్య ప్రతిజ్ఞ చేయించారు.

అంబర్‌పేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

- **ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

నల్లకుంట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని శారదానగర్‌లో రూ.4 లక్షలతో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని బస్తీలు, కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులతోపాటు పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్‌లోని పలు చోట్ల వెలగని వీధి దీపాల స్థానంలో నూతన దీపాలను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, మిరియాల శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.


తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

పెండింగ్ పనులపై చర్యలు తీసుకోవాలి

నల్లకుంట : అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి, పెండింగ్ పనులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గంలో నెలకొన్న పలు అంశాలపై చర్చించి ఇందుకు సంబంధించిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులను ఆదేశించాలని కమిషనర్‌ను కోరారు. ఆదేవిధంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని తెలిపారు. తద్వారా ఆయా పనులు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కమిషనర్ ఆయా అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న చంద్రశేఖర్ తివారి, పావనివినయ్‌కుమార్

జాతిని ఒక్కటి చేసిన వందేమాతర గీతం

చిక్కడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సమస్తజాతిని వందేమాతరం గీతం ఒక్కటి చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్ తివారి అన్నారు. వందేమాతరం జాతీయగీతానికి 150ఏళ్ళు నిండిన సందర్భంగా బీజేపీ గాంధీనగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అభ్యుదయ హైస్కూల్ విద్యార్థులతో వందేమాతరం గీతాలాపన చేయించి వారికి వివేకీ వస్తువులను బహుమతిగా అందించారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని తద్వారా భారతజాతి ఔన్నత్యాన్ని పెంపొందిస్తామని వారు సూచించారు. తివారి మాట్లాడుతూ స్వాతంత్ర్యపోరాటంలో ఈ గీతం ప్రజలకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్, బీజేపీ నేతలు వినయ్‌కుమార్, నవీన్‌కుమార్, ఆనంద్‌రావు, సంయుక్తరాణి, సంధ్య, పూర్ణ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో మార్పు

- **కలెక్టర్ హరిచందన దాసరి**

ఖైరతాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యతోనే సమాజంలో మార్పు, చైతన్యం లభిస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆవకాశాల్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. శనివారం నారాయణగూడలోని రాజబహదూర్ వెంకట్రామ్‌రెడ్డి మహిళా కళాశాలలో 14వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీ పట్టాలను పంపిణీ చేశారు. అంతకు ముందు కళాశాల ప్రాంగణంలోని రాజబహదూర్ వెంకట్రామ్‌రెడ్డి విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, దేశభక్తి, ఆత్మవిశ్వాసం, నిరంతర అధ్యయనం అవసరం అన్నారు. భవిష్యత్ అంతా యువతరానిదేనన్నారు. స్కిల్స్ అభివృద్ధి చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.అచ్యుతదేవి, మహిళా విద్యా సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ కట్ట ముత్యంరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ప్రొఫెసర్ జి.సుదర్శన్‌రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వి.మాధవి, వాణి, వైస్ ప్రిన్సిపాల్ కె.సింధూరి, కన్వీనర్ డాక్టర్ ఎం.సుచిత్ర, కో-కన్వీనర్ డాక్టర్ కె.స్వప్న పాల్గొన్నారు.


డిగ్రీ పట్టాలు ప్రదానం చేస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

సమానత్వ సాధనకై పోరాటం చేయాలి

రాంనగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సమానత్వ సాధనకై పోరాటం చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఐకమాలు రండి, మారండి, కలిసి పోరాడదాం శీర్షికన బాలికల స్వతంత్ర రాష్ట్ర యువ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్, ఎన్‌సీఈఆర్‌టీ మాజీ డైరెక్టర్ శాంతాసిన్హా, డైరెక్టర్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎంవీఎఫ్ కల్యాణి సుందర్, ఎంవీఎఫ్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్నేహ హస్తం కార్యక్రమం ద్వారా స్వయం సహాయక బృందాల తరహాలో కిశోర బాలికల బృందాలను ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం పనిచేయాలని నిర్ణయించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

- **స్కూటీతో వినూత్న పద్ధతిలో బీజేపీ నేతల ర్యాలీ**

కవాడిగూడ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని కాలేజీ విద్యార్థులకు స్కూటీలు ఉచితంగా ఇస్తామని చెప్పిన హామీని పూర్తిగా విస్మరించారని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు కలకొండ దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట స్కూటీతో వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు అన్ని గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట స్కూటీతో నిరసన ధర్నా నిర్వహించి అనంతరం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ఊరేగింపు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాణి రుద్రమదేవి హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేముందు విద్యార్థినులకు స్కూటీలు ఉచితంగా అందజేస్తామని ఇచ్చిన హామీ ఎక్కడకు వెళ్లిందని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, నగరనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


స్కూటీతో వినూత్న పద్ధతిలో జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నేతలు

రాజీవ్ యువవికాస పథకాన్ని చర్మకార ఆర్టిజన్స్‌కు కేటాయించాలి

రాంనగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : రాజీవ్ యువవికాస పథకాన్ని శిక్షణ పొందిన చర్మకార ఆర్టిజన్స్‌కు కేటాయించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ స్టేట్ లెదర్ ఆర్టిజన్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, డాక్టర్ రాజమౌళి, ఆమీన్‌పూర్ రవీందర్, మునుగు రాజు, లెదర్ పార్క్ బాధ్యులు ఓంప్రకాష్, బెజ్జంకి రాము పాల్గొని మాట్లాడారు. లిడ్ క్యాప్ భూముల లీజును రద్దు చేసి శిక్షణ పొందిన 58 వేల చర్మకార ఆర్టిజన్స్‌కు ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, జాన్, కిరణ్, సాయిబాబా పాల్గొన్నారు.

పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్‌పై ప్రభుత్వాల దమననీతి

- **ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు**

నల్లకుంట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్‌పై ప్రభుత్వాలు దమననీతిని కొనసాగిస్తున్నాయని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు ఎం.జనార్దన్‌రెడ్డి, పి.శివలింగం, టి.బాలగంగాధర్‌రావు, వెంకటరాములు ఆరోపించారు. పెన్షనర్లు, వృద్ధుల పట్ల అగౌరవంగా ప్రవర్తించడం ప్రభుత్వాలు నిత్యకృత్యమైందని వారన్నారు. వయోవృద్ధులను ప్రభుత్వాలు భారంగా భావిస్తున్నాయని ఈ ఆలోచన తీరును వారు తీవ్రంగా ఖండించారు. సమాజాభివృద్ధికి తమ వంతు పాత్రను పోషించిన వృద్ధుల పట్ల సమగ్రమైన రక్షణ కల్పించే విధానాలను చేపట్టాలని తమ కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచాలని ఎన్నో ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కనీస పెన్షన్‌ను రూ. 3వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలకులు విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ఈనెల 25న సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో పెన్షనర్ల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సుమారు 85లక్షల ఈపీఎస్ పెన్షనర్లకు కేవలం 1000 రూపాయలకు తక్కువ పెన్షన్‌తో 37లక్షల మంది జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఆర్. కమలాలయన్, ఏపీ ఎస్‌జీఈఎఫ్ జనరల్ సెక్రెటరీ శ్రీకుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ హాజరవుతారని వారన్నారు. ఈ సదస్సులో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని వారన్నారు.


మాట్లాడుతున్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు జనార్దన్‌రెడ్డి, శివలింగం, బాలగంగాధర్

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

అంబర్‌పేట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌లోని హైమావతి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆయేషా నిరంజన్ పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు భగవద్గీత పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటినుంచే భగవద్గీత చదవడం నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కవాడిగూడ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భోలక్‌పూర్‌లో జరిగింది. ఎస్ఐ లికితేషయాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్‌కు చెందిన దెబోజ్యోతి సర్కార్(37) భోలక్‌పూర్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దెబోజ్యోతి సర్కార్ ఈనెల 19న మృతిచెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక గాంధీనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. అతని కోసం స్థానిక గాంధీనగర్ పోలీసులు వాకబు చేయగా అతని ఆచూకీ తెలియరాలేదు. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీమార్చురీలో భద్రపర్చడం జరిగిందన్నారు. ఆయనకు సంబంధించిన వారు గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- **శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్**

కవాడిగూడ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. శనివారం ఆరోరా డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ 29వ మిని కాన్వకేషన్‌ను బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2022 నుంచి 2024 వరకు డిగ్రీ, పీజీ పూర్తిచేసిన ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో కలిసి మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ఉమేష్‌కుమార్ మాట్లాడుతూ ఆరోరా కళాశాల యాజమాన్యం డిగ్రీ, పీజీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి భవిష్యత్‌లో వారు బాగా చదువుకునేందుకు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఓయూ అడ్మిన్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సీసీఎంబీ డైరెక్టర్ ప్రొఫెసర్ మోహన్‌రావు, సెక్రటరీ డాక్టర్ రమేష్ నిమ్మత్రోరి, చైర్మన్ అనుదీప్ ఆరోరా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంసీ అజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి పద్మజ, కన్వీనర్లు డాక్టర్ మీరాజోషి, డాక్టర్ కె పద్మజ, వీనకుమార్ పాల్గొన్నారు.


మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న డాక్టర్ రమేష్ నిమ్మత్రోరి, అనుదీప్ అరోరా, డాక్టర్ అజయ్‌కుమార్

22 తులాల బంగారు ఆభరణాలు చోరీ

ఖైరతాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : రైలు ప్రయాణికురాలి 22 తులాల బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన శారదాంబ(66) నగరంలో నిశ్చితార్థ కార్యక్రమం హాజరుకావడానికి విశాఖపట్నం, మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడకు వచ్చింది. కాచిగూడ రైల్వేస్టేషన్ వద్ద ఆమె హ్యాండ్‌బ్యాగ్‌ను దొంగలు లాక్కొని పారిపోయారు. ఆ బ్యాగ్‌లో 22తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. శనివారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని విచారణ నిమిత్తం కాజీపేట రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

మనోహర్‌రెడ్డికి సన్మానం

రాంనగర్ : బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యపార్క్ వాకర్స్ క్లబ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్‌ఎమోహర్‌రెడ్డిని శనివారం రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, చిక్కడపల్లి సీఐ రాజునాయక్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.